ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

ఆగష్టు 2015

₹10



## భారతదేశం నా ఆత్మ

ఆధ్యాత్మిక అమృతవాహిని
శ్రీ రామకృష్ణ ప్రభ
సంపుటం: 72 సంచిక: 8 ఆగష్టు 2015



భారతీయ వీరులం, భరతమాత బిడ్డలం,
మాతృదేశ గౌరవం కాపాడే ధీరులం.
వేష భాష లేవైనా మతాచార మేదైనా
మనం భారతీయులం, ఒకే తల్లి పిల్లలం.
ప్రపంచాన మనదేశం ప్రతిభను నిలబెట్టుదాం.
హిమశైల కిరీటమై సముద్ర పాద పీఠమై
గంగ, యమున, గోదావరి, కృష్ణవేణి సహితయై
విలసిల్లే భరతమాత
మన తల్లికి జోహార్, మన తల్లికి జోహార్.

– డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య

# సూక్తి సౌరభం

**శరది న వర్షతి గర్జతి వర్షతి**
**వర్షాసు నిఃస్వనో మేఘః ।**
**నీచో వదతి న కురుతే**
**వదతి న సాధుః కరోత్యేవ ॥**

"శరత్కాలంలో మేఘాలు గర్జిస్తాయి. కానీ వర్షించవు. వర్షాకాలంలో మేఘాలు నిశ్శబ్దంగా వర్షిస్తాయి. అదేవిధంగా నీచుడు మాట్లాడతాడు కానీ పని చేయడు. సజ్జనుడు పనిచేస్తాడు కానీ మాట్లాడడు."

**పూజకన్న నెంచ బుద్ధి నిదానంబు**
**మాటకన్న నెంచ మనసు దృఢము**
**కులముకన్న మిగుల గుణము ప్రధానంబు**
**విశ్వదాభిరామ వినుర వేమ!**

"ఓ వేమా! పూజా పునస్కారాల కన్నా బుద్ధి బాగుండాలి. మాట కన్నా మనస్సు దృఢంగా ఉండాలి. కులం కన్నా గుణం ప్రధానంగా ఉండాలి."



# లోపలి పేజీల్లో...


6 సంపాదకీయం
స్వతంత్ర భారతం వీరుల త్యాగఫలం

8 గోరుముద్ద
యోగ'ఆసనం'

9 పరివర్తన / సరళత్వం

10 పలికెడిది భాగవతం
శుభము సాంఖ్యయోగము

12 మహాపురుషుని సాన్నిధ్య స్మృతులు

14 మన సంస్కృతి
విదేశాలలో భారతీయ సంస్కృతి

15 నిండు మనసే నీ పూజ

16 పరిప్రశ్న

17 రామకృష్ణ భక్తి సూత్రాలు

18 అహింస

20 సన్మార్గం వైపు మారదాం!

21 ధీరవాణి
పురోభివృద్ధికి తోడ్పడేదే పుణ్యం!

22 జనయిత్రి... దివ్యధాత్రి

24 అంతా దైవేచ్ఛ!

26 విశ్వాసం విశ్వాసం విశ్వాసం

27 యువవాణి
సాగర కెరటమే స్ఫూర్తి

28 దిద్దుబాటు

30 కష్టాలతో 'కుస్తీ'పట్టి...

31 ఏకనిష్ఠ... దృఢవ్రతం

32 జీవనోద్యానంలో మానవతా పరిమళాలు
సేవతోనే పవిత్రత / సుపరిపాలనకు పునాది

33 ముందుకు సాగిపో!

35 ఒక కథ చెబుతా...
బంగారు ప్రమిద

36 భగవద్గీత – సద్గుణ సుధ
ఆత్మానుసంధానమే యోగం

37 వికాస మంత్రాలు

38 బొమ్మల కథ
చెరుకు తిన్న రాతి ఏనుగు


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు.– సంపాదకులు

## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

ప్రియ పాఠకులారా!

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

Cement Marketing Division : Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
Registered Office : No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128

సంపాదకీయం

# స్వతంత్ర భారతం

స్వాతంత్ర్య దినం నాడు 'నేడే స్వాతంత్ర్య దినం, వీరుల త్యాగఫలం...' అనే ప్రబోధ గీతాన్ని పాడుకుంటూ ఆనందిస్తాం. ఇంటిపైన మువ్వన్నెల జెండాను ఎగురవేసి, ముఖం నిండా మూడు రంగులను పూసుకొని, వాహనాల మీద 'ఐ లవ్ ఇండియా' స్టిక్కర్లను అంటించుకొని జెండా పండుగను విజయవంతంగా జరుపుకొన్నామని సంబరపడతాం. కానీ ఆ త్యాగఫలాన్ని అనుభవిస్తున్న మనలో ఏకొంచెమైనా త్యాగబుద్ధి జనించిందా? స్వార్థచింతన తొలగిందా? అని మాత్రం ఆలోచించం. ఆ వీరుల త్యాగఫలమైన భారతదేశ స్థితిగతుల గురించి అవలోకించం.

మన వీరులు మనకు అందించిన ఆ త్యాగఫలం ఎలా ఉంది? ఏమవుతుంది? అని ఆలోచిస్తే, ఆ త్యాగఫలాన్ని స్వార్థ పురుగులు సర్వనాశనం చేస్తున్నాయని మాత్రం అర్థమవుతుంది. దేశంలో అవినీతి, అన్యాయాలు అలముకున్నాయనీ; ప్రతి ఒక్కరూ తమ సౌఖ్యమే ధ్యేయంగా, తమ సౌభాగ్యమే లక్ష్యంగా జీవిస్తున్నారనీ బోధపడుతుంది. ఈ అనర్థాలన్నింటికీ అసలు కారణం స్వార్థమే అని అవగతమవుతుంది.

**గత భారత ఘన చరిత్ర :** భారతదేశాన్ని వశం చేసుకోవాలని కుట్రలు పన్నిన పాశ్చాత్య శకుని లార్డ్ మెకాలే లాంటి కుటిలుడు కూడా భారతదేశ ఔన్నత్యానికి అబ్బుర పడకుండా ఉండలేకపోయాడు. భారతీయుల ఆదర్శ జీవనాన్ని చూసి కీర్తించకుండా ఉండలేకపోయాడు. భారతదేశ వైభవాన్ని శ్లాఘిస్తూ ఆయన అన్న మాటలివి:

“నేను భారతదేశమంతా పర్యటించాను. ఆ దేశంలో ఎక్కడా ఒక్క భిక్షగాడు కూడా కనిపించలేదు. దొంగలను చూడలేదు. ఎంతో ఉన్నతమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నైతిక విలువలుగల దేశమది. అంతేకాకుండా అక్కడ వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభను కనబరుస్తున్న ప్రజలున్నారు. అలాంటి దేశాన్ని జయించడం సాధ్యమయ్యే పని కాదు.”

పాశ్చాత్యులతో ప్రశంసించబడిన మన మహోన్నత భారతదేశంలో నేడు డబ్బులేక భిక్షగాళ్ళు కొందరైతే, డబ్బు ఉండీ భిక్షగాళ్ళు మరికొందరు; బ్రతుకుతెరువు లేక దొంగలుగా మారినవారు కొందరైతే, ధనవ్యామోహంతో దొంగలుగా మారినవారు మరికొందరు.... ఇలా నీతి నియమాలకు నీళ్ళొదిలి స్వార్థమయ జీవితాలను గడుపుతున్న వాళ్ళ సంఖ్య దినదిన ప్రవర్ధమానమవుతూ ఉంది.

మనం నేడు లార్డ్ మెకాలే ప్రశంసలను తారుమారు చేసి, ఈ దుఃస్థితికి చేరడానికి కారణమేమిటి? ఈ ప్రశ్నకు సమాధానం లార్డ్ మెకాలే మాటల్లోనే...



“భారతదేశాన్ని జయించాలంటే ఆ దేశానికి వెన్నెముక లాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నైతిక విలువలను నాశనం చేయాలి. సనాతనమైన వారి సంస్కృతినీ, విద్యావిధానాన్నీ అంతమొందించాలి. ఈ విధంగా చేస్తే భారతీయుల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అప్పుడు మనం వారిని సులభంగా లోబరచుకోవచ్చు”.

నేటి మన దేశ దుఃస్థితికి కారణం - మన భారతజాతి జీవనాడి అయిన ఆధ్యాత్మిక, నైతిక విలువల్ని విస్మరించడమే! ఆత్మగౌరవాన్ని కోల్పోయి పాశ్చాత్యులను అనుకరించడమే!

మరి ఈ వర్తమాన దుఃస్థితికి స్వస్తి చెప్పి, పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడమెలా? భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను పునఃప్రతిష్ఠించడమెలా?

**స్వార్థమే అనర్థ కారణం :** స్వార్థం సకల అనర్థాలకు మూల కారణం. దాన్ని మనం రూపుమాపకపోతే, అది మనల్ని రూపుమాపుతుంది. ఈ నిజాన్ని తెలిపే మరువరాని కథను మననం చేసుకుందాం :

ఒక రైతు ఓ ఎద్దునూ, ఓ మేకనూ పెంచుతున్నాడు. ఎద్దు రోజంతా పొలంలో పనిచేస్తుంది. మేక మాత్రం ఏ పనీపాటా లేకుండా తిని కూర్చొంటుంది. పొలంలో కష్టపడి పనిచేసి వచ్చిన ఎద్దుకీ, కూర్చొని తింటున్న మేకకూ మేత వేసేవాడు రైతు. ఇలా రోజులు గడుస్తున్నాయి. కొంత కాలానికి మేకకు ఒక దురాలోచన వచ్చింది. “యజమాని నా కన్నా ఎద్దుకు ఎక్కువ మేత వేస్తున్నాడు. ఎద్దు కాలు విరగ్గొట్టుకునేలా చేస్తే, పొలంలో పనిచేయలేదు. అప్పుడు యజమాని ఎందుకూ పనికిరాని ఈ ఎద్దుకి మేత దండగని అమ్మేస్తాడు. అప్పుడు మొత్తం మేతంతా నాకే వేస్తాడు” అని పన్నాగం పన్నింది మేక.

**End of Preview.**

**Rest of the book can be read @ [http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+August+2015](http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+August+2015)**

* * *